W W W.EPAPER.MAHADAILY.COM


# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-5-2025





04

## వైరా కేంద్రంగా నకిలీ సర్టిఫికెట్స్ దందా

జిల్లాలో కొంతమంది అక్రమార్కులు అమాయకుల అవసరాలను ఆసరా చేసుకుని నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు.డబ్బులు ఇస్తే చాలు పాకిస్తాన్ వాళ్లకైనా బర్త్ సర్టిఫికెట్ ఇచ్చే మహాగణులు వైరా కేంద్రంగా దందా కొనసాగిస్తున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.




## ఖమ్మం రైల్వే పార్కింగ్‌లో భారీ దోపిడీ

- రెండు రోజులకు బైకు రూ.485 వసూలు
- పార్కింగ్ పేరుతో ప్రయాణికుల దోపిడీ
- బైకు పార్కింగ్‌కి జీఎస్టీతో భారీ చార్జీ
- రైల్వే స్టేషన్ చుట్టూ మునవత్ రవి హవా
- ఖమ్మంలో రైల్వే పార్కింగ్ మాఫియా కదలికలు
- బైకు పెట్టి బిల్లు చూసి షాక్!.

02



09

## నషాలానికి కిక్కు..!

- పెరిగిన మద్యం ధరలు
- మందుబాబుల జేబులు గుల్ల.
- మద్యం ప్రియులకు నెలకు 7 కోట్ల భారం

09



09

# రెవెన్యూ శాఖ ప్రక్షాళన

ఖమ్మం, మహా

భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో ఎన్నికల సీజన్ పూర్తయ్యాక, పరిపాలనా పునఃసంస్కరణ లక్ష్యంతో కీలక తహసీల్దార్ల స్థానాంతరాలు చేపట్టబడ్డాయి. ఈ రీలొకేషన్‌లు జిల్లా పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించే దిశగా కీలకమైన నిర్ణయంగా భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటిల్ ఆధ్వర్యంలో ఈ బదిలీల ప్రక్రియ జయవంతంగా ముగిసింది.ఈ బదిలీల్లో ప్రముఖమైన స్థానాల కొరకు అనుభవజ్ఞులైన అధికారులు నియమితులయ్యారు. బి. భగవాన్ రెడ్డి డమ్మపేట తహసీల్దార్‌గా నియమితులయ్యారు. శ్రీ ఎల్. వీరభద్రం అస్వారావుపేట తహసీల్దార్‌గా పోస్టింగ్ పొందారు, ఇది శ్రీ వి. కృష్ణ ప్రసాద్ స్థానం. వి. కృష్ణ ప్రసాద్ అస్వారావుపేట నుండి సుజాతనగర్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.



సుజాతనగర్ నుండి శ్రీమతి జి. సిరీషా బుర్గంపాహాడ్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. కరకగూడెం తహసీల్దార్‌గా శ్రీ జి. ప్రతాప్ నియమితులయ్యారు, ఇది శ్రీ పి. నాగప్రసాద్ స్థానంగా వచ్చింది, అతడు ప్రమోషన్ పొందాడు. తదితరులు కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా శ్రీ అనంత రామకృష్ణ నియమితులయ్యారు.

FOLLOW: @ANNTELUGU
19-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం రైల్వే పార్కింగ్‌లో భారీ దోపిడీ







- రెండు రోజులకు బైకు రూ.485 వసూలు
- పార్కింగ్ పేరుతో ప్రయాణికుల దోపిడీ
- బైకు పార్కింగ్‌కి జీఎస్టీతో భారీ చార్జీ
- రైల్వే స్టేషన్ చుట్టూ మునవత్ రవి హవా
- ఖమ్మంలో రైల్వే పార్కింగ్ మాఫియా కదలికలు
- బైకు పెట్టి బిల్లు చూసి షాక్!

**ఖమ్మం - మహా:** దేశంలోని రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాల కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రబంధాలన్నీ కేవలం నామమాత్రంగానే మిగిలిపోతున్నాయని ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద జరిగిన తాజా పార్కింగ్ వసూళ్ల ఉదంతం మళ్ళీ స్పష్టంచేస్తోంది. కేవలం రెండు రోజులు ఒక బైకు పార్క్ చేయడానికే రూ.485 వసూలు చేసిన ఘటన స్థానిక ప్రయాణికులను, సామాజిక కార్యకర్తలను, మీడియాను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. 'మునవత్ రవి' పేరుతో పని చేస్తున్న ప్రైవేట్ కాంట్రాక్టర్ వసూలు చేసిన చార్జీలు సాధారణ పార్కింగ్ ధరలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా, ప్రజాసేవకు అంకితంగా ఉండాల్సిన రైల్వే ప్రాంగణాలను లాభాల బజారుగా మార్చిన దుస్థితికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. ఖమ్మం రైల్వే స్టేషన్ వెస్ట్ సైడ్‌లో బైకు పార్కింగ్ చేసిన ఓ ప్రయాణికుడి నుంచి రెండు రోజుల 1 గంట 52 నిమిషాల పాటు బైకు ఉంచినందుకు రూ.485 వసూలు చేశారు. అందులో పార్కింగ్ ఛార్జీగా రూ.411.02 కాగా, దానిపై (9%) రూ.36.99, (9%) రూ.36.99 కలిపి మొత్తంగా రూ.485 వసూలు చేశారు. ఈ వసూళ్లను మునవత్ రవి అనే ప్రైవేట్ కాంట్రాక్టర్ ద్వారా నిర్వహిస్తున్నట్లు రసీదు ఆధారంగా తెలుస్తోంది.

### ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం.

రైల్వే మాన్యువల్స్ ప్రకారం, చిన్న వాహనాల (బైకులు) కోసం రోజువారీ పార్కింగ్ చార్జీలు సాధారణంగా రూ.10 నుంచి రూ.30 మధ్య ఉండాలి. అయితే ఇక్కడ ప్రతి రోజు సగటున రూ.200కుపైగా వసూలు చేయడం, దానిపై పన్నులు పెడతామని చూపడం అన్యాయంగా ఉంది. దీనిపై రైల్వే శాఖ, కమర్షియల్ విభాగం సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఉంది.

### బిల్లింగ్ లోగిక్కే లోపం

రసీదులో చూపించిన విధంగా, పార్కింగ్ ఛార్జీ రూ.411.02పై 18% జీఎస్టీ వేసి మొత్తాన్ని రూ.485గా తీర్చారు. ప్రస్తుత పార్కింగ్ నియమావళిలో బైకులపై ఇంత భారీ జీఎస్టీ విధించడాన్ని ఏ రైలు నియంత్రణ సంస్థనూ ఆమోదించలేదు. కేవలం ప్రయాణికులను మోసం చేయడానికే ఇలాంటి బిల్లింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. "రెండు రోజుల బైక్ పార్కింగ్‌కు రూ.485 అంటే అది ఏ విధమైన రేటు? ఇది రైల్వే కాదు, బంగారు భూమి అయి ఉంటే తప్ప ఇలా వసూలు చేయరు. రైల్వే అధికారులు కనీసం పరిశీలించరా?" అని ఒక ప్రయాణికుడు ప్రశ్నించాడు. మరోవైపు స్థానిక సివిల్ సొసైటీ ప్రతినిధులు ఈ విషయంలో రైల్వే మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు.

### కాంట్రాక్టర్ ఆచరణపై ప్రశ్నలు

మునవత్ రవి పేరుతో పని చేస్తున్న కాంట్రాక్టర్‌పై ఇప్పటికే గతంలోనూ వసూళ్లను దారుణంగా పెంచుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కానీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ దుర్వినియోగం కొనసాగుతోంది.

### రైల్వే అధికారుల మౌనమే సమస్య

ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో అనేక సౌకర్యాల కొరతతోపాటు పార్కింగ్ దందాలు భూతంలా కమ్ముకుంటున్నాయి. అధికారుల నిష్క్రియ వల్ల ప్రజలు అత్యవసర ప్రయాణాల సమయంలోనే ఆర్థికంగా నష్టపోతున్నారు. పార్కింగ్ పేరుతో జరుగు ఈ దోపిడీపై రైల్వే శాఖ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ తక్షణమే స్పందించాలి. బహిరంగ టెండర్ల ప్రక్రియ, పారదర్శక ధరల పట్టికలు, డిజిటల్ పేమెంట్ ఆప్షన్లతో కూడిన నియంత్రిత విధానం తీసుకు రాకుండా ప్రజలకు ఊరట లేదు. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఈ పార్కింగ్ దందాను ఆపాలంటే ప్రజలు గొంతు కలపాల్సిన సమయం వచ్చిందన్నది స్పష్టమవుతోంది.

## ఎంపీ వద్దిరాజు ఉత్తమ విద్యార్థి అఖిలేష్ కు ఆశీస్సులు



**ఖమ్మం - మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఏస్ఏస్సీ (పదవ తరగతి) బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన అఖిలేష్ కు తన ఆశీస్సులు అందజేశారు.ఖమ్మం ఖానాపురం హవేలీ శ్రీఅభయ్ వెంకటేశ్వర నగర్ వాస్తవ్యులు ముత్యాల గోవర్ధన్-స్వప్నప్రియ దంపతుల కుమారుడు అఖిలేష్ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మొత్తం 600 గాను 592 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆదివారం ఉదయం ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో అఖిలేష్ ను శాలువాతో సత్కరించి,ఇదేవిధంగా కష్టపడి చదువుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల గౌరవాన్ని మరింత పెంచాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు, ఆశీర్వదించారు.ఎంపీ వద్దిరాజుతో పాటు సన్నిహితులు ఆకుల గాంధీ,ఆకుతోట ఆదినారాయణ,శీలంశెట్టి వీరభద్రం,కనిశెట్టి నర్సయ్య,కేదాసి నర్సయ్య,వేములపల్లి వెంకటేశ్వర రావు, శాఖమూరి రమేష్ తదితర ప్రముఖులు అఖిలేష్,ఆయన తల్లిదండ్రులు గోవర్ధన్ -స్వప్నప్రియలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మారియా అద్భుత విన్నింగ్..



**కూసుమంచి, మే 18, మహా:** షూటింగ్ పోటీల్లో కూసుమంచి మండలంకు చెందిన యువతి అద్భుతమైన ప్రతిభ కనబర్చి రజత పతకాన్ని అందుకుంది.. ఎంతో మంది పోటీ పడిన ఈ రేసులో అద్భుత ప్రదర్శన ఇచ్చిన యువతి రెండవ స్థానంలో నిలిచి పతకం సాధించింది. గత డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు ఎంతో ప్రతిష్టత్మాకంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలలో ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన మారియా కు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ సీనియర్ ఉమెన్స్ విభాగంలో రజత పతకం సాధించిందని మారియా తండ్రి ఖదీర్ తెలిపారు, ఆదివారం పోటీలలో గెలుపొందిన విజేతలకు పతక ప్రధానోత్సవ కార్యక్రమం, గచ్చిబౌలి లోని సాట్స్ షూటింగ్ రేంజ్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రముఖ పిస్టోల్ షూటర్, అర్జున అవార్డు గ్రహిత, ఒలింపియన్ ఇషా సింగ్ పాల్గొని విజేతలకు పతకాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో షూటింగ్ రేంజ్ ఏ. ఓ. వెంకటేశ్వర్లు, రేంజ్ చీఫ్ కోచ్ వారణాసి సందీప్ కుమార్, తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ సెక్రటరీ జె. కిరణ్, ఇషా సింగ్ తండ్రి సచిన్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడి ఎన్నిక



**బోనకల్లు, మహా:** బ్రాహ్మణ పల్లి గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఆదివారం పెద్దప్రోలు సైదులు మరియు గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా తాటికొండ ఇశ్రాయేలు ఎన్నికయ్యారు, మండల మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, క్లస్టర్ కోఆర్డినేటర్ కర్ణాటి రామ కోటేశ్వం్రావు ఆధ్వర్యంలోనూతన గ్రామ కమిటీల నియామకం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగల రామారావు , మాజీ సర్పంచ్ దామాల బాబు , సొసైటీ ఉపాధ్యక్షులు గంగసాని రాఘవరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాటికొండ అచ్చయ్య, తాటికొండ కిరణ్, తాటికొండ జయరాజు, జంగం నాగులు, గుజ్జర్లపూడి వినయ్ కుమార్, యాదాల రాజు గ్రామంలోఉన్నటువంటి కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.







# ఘనంగా వివాహదినోత్సవ సంబరాలు

**దమ్మపేట ,మే18 మహా :** లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట ఆధ్వర్యంలో శనివారం రాత్రి వివాహ దినోత్సవ సంబరాలు జరిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ,ఎప్పుడూ లేని తరహాలో నూతన వేడుకలు ఆరంభించారు. లయన్స్ క్లబ్ అద్యక్షులు అంకత మహేశ్వరరావు నేతృత్వంలో లయన్స్ క్లబ్ సబ్యులు ఈ తరహా సంబరాలకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు (మే17వ తేది) న వివాహం జరుపుకున్న వివిద కేటగిరీ లలో దంపతులను ఎంపిక చేసి వారికి మర్యాద పూర్వకంగా , సాంప్రదాయ పద్దతిలో సంబరాలు జరిపారు. ముందుగా ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రశిడెంట్ దారా యుగంధర్ రోహిణి దంపతులకు పూలమాలలతో సత్కరించి ,వివాహ దినోత్సవ కేక్ ను కటింగ్ చేయించారు. తదుపరి నియోజకవర్గ కాంగ్రెస్ యువనేత చామర్తి గోపిశాస్త్రి దంపతులను పూలమాలాంకృతులను గావించి వారి దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు , ఆర్టిస్ట్ గంగాధర శ్రీనివాస్ రమా దంపతులకు కేక్ కటింగ్ జరిపించి శాలువాతో పలువురు ప్రముఖులు ,లయన్స్ క్లబ్ సబ్యులు ,ఆర్యవైశ్యసంఘం ,వాసవిక్లబ్ సబ్యులు ,వేణుగోపాస్వామి ,అయ్యప్పస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్లు ,ఎల్.ఐ.సి సబ్యులు పలువురు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అద్యక్షులు మాట్లాడుతూ వివాహ దినోత్సవ వేడుకలు ఎవరి ఇంట్లో వారు జరుపుకోవడం సహజంగా చూస్తుంటాం. ప్రతి ఒక్కరి జీవితంలో మరపురాని సంఘటన ఏదైనా ఉంటే అది పెళ్ళి అనే బఃధంతో ఏర్పడిన నూతన జీవిత ఆరంభం మాత్రమే అన్నారు. ఎక్కడో పుట్టి పెరిగిన ఓ మహిళ తన తల్లిదండ్రులను ,స్వంత గ్రామాన్ని వదిలి, నూతన వ్యక్తి తో వివాహం అనేబంధం తో మరొక చోట తన క్రొత్తజీవితాన్ని ఆరంబించే రోజు ఏదైతే ఉందో ఆ మధుర జ్ఞాపకాలను మరలా పునరావృతం చేసుకోవడం కోసమే ప్రతి వారి జీవితంలో పెళ్ళి రోజు అనే వేడుకలను జరుపుకోవడం జరుగుతుం దన్నారు. ఆదర్శ వంతమైన దంపతులను గుర్తించి సంవత్సరం లో ఒక సారి ఈ వేడుకలు జరపడం లయన్స్ క్లబ్ తరపున చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం అందరికి మంచి ట్రీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు , లయన్స్ సబ్యులు రాచూరి వేణుగోపాల్ రావు , మండల ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు పసుమర్తి రామ భద్రరావు , పసుమర్తి వీరేశ్వరరావు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేశ్ ,కక్కిరాల వెంకటేశ్వరరావు ,దారా వెంకటేశ్వరరావు ,లాయర్ గొంది మురళీ ,సంధ్యారాణి దంపతులు , మహిళలు పాల్గొన్నారు.

## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ.. అన్నదాతలపై లేదా



**వైరా, మహా:** సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పర్యటనలు..అందాల పోటీల నిర్వహణ పై ఉన్న శ్రద్ధ.. అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచి పోయి ఆందోళనలో ఉన్న అన్నదాతలను ఆదుకోవడం పై లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో పైడిపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయలేదు అని,నెలలు తరబడి రైతులు ధాన్యం అమ్మకోనుటకు పడిగాపులు కాస్తున్నారు అని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పైన రైతులు వడదెబ్బ తగిలి మరణించిన,ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి చేయుటకు రాష్ట్ర మంత్రులు శ్రద్ధ కనపర్చడం లేదని అన్నారు.ప్రపంచ సుందరి అందాల పోటీల నిర్వహణ పైన చేస్తున్న ఖర్చు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు సమకూర్చేందుకు ఉపయోగించి రైతులు ఇబ్బందులు తొలగించవచ్చునన్నారు.అకాల వర్షాల తో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నా మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కారం చేయడం లేదని,మిల్లర్ల దయా దాక్షాన్యాలపై ఆధారపడి ధాన్యం కొనుగోలు జరుగుతుంది అని అన్నారు.మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు వస్తాయి అని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు.రాష్ట్ర సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో ముప్పై రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయి అని సమీక్ష సమావేశంలో ప్రకటించారు అని అంటే మరో నెల రోజులు ధాన్యం రైతులు పడిగాపులు భరించాలా అని ప్రశ్నించారు.అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు,గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య,హరి వెంకటేశ్వరరావు కృష్ణమూర్తి,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# వైరా కేంద్రంగా నకిలీ సర్టిఫికెట్స్ దందా




**వైరా మహా :** జిల్లాలో కొంతమంది అక్రమార్కులు అమాయకుల అవసరాలను ఆసరా చేసుకుని నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు.డబ్బులు ఇస్తే చాలు పాకిస్తాన్ వాళ్లకైనా బర్త్ సర్టిఫికెట్ ఇచ్చే మహాగణులు వైరా కేంద్రంగా దందా కొనసాగిస్తున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.కొందరు ఉద్యోగులు కూడా ఇందులో భాగస్వాములై డబ్బు కోసం ఎంతకైనా తెగించి అంగట్లో సరుకుల్లా ఎవరికైనా బర్త్ సర్టిఫికెట్లు జారీ చేసే స్థాయికి దిగజారటం వ్యవస్థలోని అవినీతిని, బాధ్యతరాహిత్యాన్ని కూడా తెలియ జేస్తున్నాయి. ఉపాధి కోసం యువత నకిలీ సర్టిఫికెట్ల వెంట పరుగులు పెరుగు తుండటంతో వైరాలో నకిలీ సర్టిఫికెట్ల దందా మూడు పువ్వులు,ఆరు కాయలుగా వర్ధిల్లు తుంది. పదవ తరగతి నుంచి మొదలు ఏ సర్టిఫికెట్ కావాలన్న ఒరిజినల్ ను తలదన్నేలా క్షణాల్లో తయారు చేసి అందిస్తారని విశ్వసనీయ సమాచారం. తాజాగా తల్లాడ మండలంలో ఓ మైనర్ బాలికకు సైతం బాల్య వివాహం చేయడమే కాకుండా, నకిలీ బర్త్ సర్టిఫికెట్స్ సృష్టించి కల్యాణలక్ష్మి కూడా మంజూరు చేయడం చర్చనీయాంశంగా మారింది. వివాహ ధృవీకరణ పత్రం మంజూరు చేసే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఏ విధమైన పరిశీలన చేయడం లేదా లేక కాసులకు కక్కుర్తి పడ్డాడా అనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది.ఆ మైనర్ బాలికకు వివాహం చేయడం నేరమే కాకుండా కళ్యాణ లక్ష్మి కోసం తను చదువుకుంటున్న పాఠశాల నుంచి సర్టిఫికెట్ తెస్తే దొరికిపోతామని భావించి, నిరక్షరాష్యురాలు అని చెప్పి వైరా మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పటల్ లో జన్మించినట్టు సృష్టించి




వైరాలోని మీ సేవ ద్వారా కల్యాణలక్ష్మి పథకానికి అవసరమయ్యే వయసు నిర్ధారణ తెలిపే నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేసి కళ్యాణ లక్ష్మి చెక్కును పొందినట్లు సమాచారం.అది బాల్య వివాహం అని తెలిసినా అధికారులు మాత్రం ఓ నాయకుడు మాట విని అది బాల్య వివాహం కాదంటూ ధ్రువీకరణ పత్రం రాయించి కల్యాణలక్ష్మి అర్హత పత్రాన్ని సృష్టించినట్లు సమాచారం.ఇదిలా ఉంటే వైరా,తల్లాడ మండలంలోని అనేక గ్రామాల్లో అడ్డదారులలో అనర్హులు కూడా కల్యాణలక్ష్మి చెక్కులు పొందుతున్నారని,దీనిపై అధికారు లు దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

### పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం

మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న వివాహాల్లో,వివాహ ధ్రువీకరణ పత్రాన్ని అందించే కొంతమంది పంచాయతీ కార్యదర్శులు నూతన వధూవరులకు సరైన వివాహ అర్హత వయస్సు ఉన్నదా? లేదా? అని పరిశీలించకుండా,వివాహ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేస్తున్నారు.వీటితో పాటు వివాహం జరిగిన రెండు మూడు సంవత్సరాలకు కూడా వివాహ ధ్రువీకరణ పత్రాన్ని నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేస్తున్నారనే విమర్శ, చేతివాటం పొంది వివాహ ధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తున్న విమర్శలు పలు గ్రామాల్లో వినిపిస్తుంది.

# ప్రముఖ ఆస్ట్రాలజీలను కలిసిన సివిల్ జడ్జ్

**వైరా మహా:** ఆదిలాబాద్ జిల్లా ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ బి. హుస్సేన్,ఖమ్మం ప్రముఖ న్యాయ వాది బి.రమేష్ లు ఆదివారం ప్రముఖ ఆస్ట్రాలజర్, న్యూమరాలజిస్ట్,పామిస్ట్ డాక్టర్ గండు హరి కిషోర్ గౌడ్ ను వైరాలోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలోఆస్ట్రాలజీ న్యూమరాలజీ,విభాగలలో ఎన్నో అవార్డులు, బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందుకున్న డాక్టర్ గండు హరికిషోర్ గౌడ్ వారు అభినందించి, హనుమాన్ మాల 41 రోజుల దీక్షలో ఉన్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఆస్ట్రాలజీ రంగంలో మరింత ఉన్నత స్థానానికి గండు హరికృష్ణ గౌడ్ ఎదగాలని వారు ఆశించారు.



# త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే



**దమ్మపేట ,మే 18 మహా :** మండలంలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో ఏళ్ళతరబడి ఉన్న త్రాగునీటి సమస్య ను స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరిష్కరించారు. గ్రామస్తులకు అవసరమైన బోరు , పైప్ లైన్ పనులను మంజూరు చేయించి త్రాగునీటి ఎద్దడిని నివారించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుర్రం మల్లేశ్వరరావు చేసిన కృషికి ఫలితంగా త్రాగునీటి సమస్య ను తీర్చినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పిఏబి రైతులకు రుణాలు ఇవ్వాలి



**కారేపల్లి, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ లో ప్రొహిబిషన్లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు తిరిగి రుణాలు అందజేయాలని కారేపల్లి సహకార పరపతి సంఘం డైరెక్టర్ కొత్తూరి రామారావు కోరారు. ఆదివారం కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి, కొందరి సర్వే నెంబర్లు ప్రభుత్వ నిషేధిత జాబితాలో ఉన్నాయని, వారికి రుణమాఫీ అమలైందని ,కానీ తిరిగి రుణాలు మంజూరు చేసే క్రమంలో కారేపల్లి లోని డిసిసిబి బ్యాంకు ఇవ్వడం లేదని వాపోయారు. ఈ విధమైన సమస్య కలిగిన సుమారు 100 మంది రైతులు మండలంలో ఉన్నారని, వారు డిసిసిబి బ్యాంకులో సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. కారేపల్లి లోని ఎస్బిఐ, ఏపీజీవీబీ బ్యాంకులో రుణాలు అందజేస్తున్న తరుణంలో డిసిసిబి బ్యాంకు ఇలా రుణాలు నిరాకరించడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. డిసిసిబి ఉన్నతాధికారులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించి ,నిషేధిత జాబితాలో ఉన్న రైతులకు రుణాలు కల్పించాలని కోరారు.

# బాల్య వివాహాలు నివారించటం ప్రతి ఒక్కరి బాధ్యత - సీడీపీవో



**కారేపల్లి, మహా:** బాల్య వివాహాలు నివారించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయమాణి అన్నారు. ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి ప్రతిబంధకాలని ఎన్నో అనర్ధాలకు దారితీస్తాయని తెలిపారు. 18 ఏండ్లు నిండని బాలికలలో శరీరక, మానసిక పెరుగుదల, లైంగిక పరిపక్వత సరిగా ఉండదన్నారు. బాల్య విహహాల నిరోధక చట్టం ప్రకారం గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యదర్శి, ఐసీడీఎస్ సూపర్వైజర్, తహసీల్ధార్, సీడీపీవో, ఆర్డీవో, కలెక్టర్ లకు బాల్య వివాహాలు నిరోధించే అధికారం ఉందన్నారు. బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే 1098 కి కాల్ చేసి సమాచారం ఇస్తే హెల్ప్ లైన్ సిబ్బంది, కార్యదర్శి, పోలీస్, ఐసీడీఎస్ ఆ ఇంటిని సందర్శించి విచారించటం జరుగుతుందన్నారు. కారేపల్లి మండల చింతలపాడులో మైనర్ బాలిక కు ఈనెల 21న వివాహం చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిసి అధికారులు వెళ్ళి బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందన్నారు. పెడచెవిన పెడితే చట్టప్రకారం వరుడుతో పాటు తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయన్నారు.

## సింగరేణిలో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ పోస్టుల భర్తీకై ఇంటర్నల్ పరీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం, మే 18 (మహా):** సింగరేణి సంస్థ లో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2-గ్రేడ్) మరియు జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)( ఈ1-గ్రేడ్) పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2-గ్రేడ్) మరియు జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)( ఈ1-గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం రోజున సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2-గ్రేడ్) '35 ఖాళీ లకు గాను అర్హులయిన '115' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '102' మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)( ఈ1-గ్రేడ్) '2' ఖాళీలకు గాను అర్హులయిన '2' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '2' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు మరియు జిఎం(పర్సనల్) ఆర్సి బెర్నడెట్ నికోలస్ గార్లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం విజిలెన్స్ కే.ప్రసాద రావు మరియు జిఎం(పర్సనల్) ఆర్సి బెర్నడెట్ నికోలస్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు,పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్లు సిహెచ్.రామ బ్రహ్మం, జి.రాంచందర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ చింతా శారద మరియు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 19న ఖమ్మంలో తిరంగ్ జెండా ర్యాలీ

**ఖమ్మం - మహా:** దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా, భారత్ ఆర్మీ ధైర్యానికి సంఘీభావంగా ఈనెల 19న ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్ర జరగ ుంది. ఈ కార్యక్రమానికి పార్టీలకాతీతంగా జాతియవాదులు, దేశాభిమానులు హాజరుకానున్నారు. 19న సోమవారం సాయంత్రం 5గంటలకు ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ నుండి జాతీయవాదుల నేతృత్వం ప్రారంభమయ్యే ర్యాలీ సర్దార్ పటేల్ స్టేడియం వరకు కొనసాగుతుంది. ర్యాలీలో జాతీయ జెండాలని చెబూని.. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ.. భారత్ ఆర్మీకి మద్దతు తెలుపుతూ జాతీయవాదులు ముందుకు సాగనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని తిరంగ్ యాత్ర కమిటీ నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల అయింది. జాతీయవాదులు, సంఘసంస్కర్తలు, మేధావులు, యువకులు పార్టీలకతీతంగా హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## రైతు సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు గా బైరు వెంకన్న



**భద్రాద్రి కొత్తగూడెం, మే 18 (మహా):** సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షులుగా మండల పరిధి లోని సింగభూపాలెం గ్రామానికి చెందిన బైరు వెంకన్న ఎన్నిక అయినట్లుఅఖిల భారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి బానోత్ ధర్మ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. కొత్తగూడెంలో జరిగిన రైతు సంఘం డివిజన్ మహాసభలో ఆయనను ఎన్నుకున్నట్లు తెలిపారు. గుమ్మడి నరసయ్య నాయకత్వంలో రైతు సంఘం పనిచేయడం జరుగుతుందని, రైతు లు ఎదుర్కొనే సమస్య ల పైన గతం లో ఎన్నో కార్యక్రమా లు నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో రైతాంగం సమస్యల పరిస్కారం కోసం, కల్తీ విత్తనాలు, ఎరువులు పురుగు మందులు మొదలుగు సమస్యల పైన మండల వ్యాప్తంగా రైతులను సమీకరించి ఆందోళనలు చేపట్టనున్నట్లు వెంకన్న తెలిపారు.



# మునేరు-పాలేరు లింక్ కాలువకు గ్రీన్ సిగ్నల్

- రూ.162 కోట్లతో కొత్త కాలువ నిర్మాణం ప్రారంభం
- ముల్కనూరు నుంచి బుద్దారం వరకు నీటిపథకానికి శ్రీకారం
- పాలేరు ప్రాజెక్టుకి మునేరు జలాల కలయిక
- విప్లవాత్మక నీటిపథకానికి సీఎం అనుమతి

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునేరు నది నుండి పాలేరు ప్రాజెక్టుకు లింక్ కాలువ ఏర్పాటుకు అనుమతిని మంజూరు చేసింది. రూ.162.54 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు, మహబూబాబాద్ జిల్లా గర్ల మండలంలోని ముల్కనూరు నుంచి బుద్దారం వద్ద పాలేరు లింక్ కాలువకు కలుపబడనుంది. ఈ నీటిపథకం ద్వారా దక్షిణ తెలంగాణలోని సాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రభుత్వ నిర్ణయంతో మునేరులోని జలాలు వినియోగంలోకి వచ్చేందుకు మార్గం సుగమం కానుంది. ఇదే సమయంలో, పాలేరు లింక్ కాలువకు అదనపు నీటి మూలం సిద్ధమవుతుండటంతో భవిష్యత్తులో ఎగువ ప్రాంతాల సాగు భద్రమవుతుంది. ఇది ఒక ప్రధాన నీటి సంధాన పథకంగా తెలంగాణ సాగునీటి చరిత్రలో మైలురాయిగా నిలవనుంది. లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునేరు నదిని పాలేరు లింక్ కాలువకు కలిపే కొత్త కాలువ నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. దీని కోసం ప్రభుత్వం రూ.162.54 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ కాలువ మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో ఉన్న ముల్కనూరు గ్రామం నుంచి మొదలై అదే మండలంలో ఉన్న బుద్దారం గ్రామం దగ్గర పాలేరు కాలువను చేరనుంది. ఈ ప్రాజెక్టులో భూమిని తవ్వడం, గట్టులు వేసే పని, నీటిని నడిపే నిర్మాణాలు, వంతెనలు, గైడ్ గోడల నిర్మాణం వంటి పనులు చేయనున్నారు. ఈ నిర్మాణాలు పూర్తయ్యాక, మునేరు నదిలో ఉన్న నీటిని పాలేరు కాలువకు తరలించవచ్చు. దీంతో, సీతారామ సాగునీటి ప్రాజెక్టు పరిధిలో ఉన్న భూములకు నీరు అందించడానికి ఇది ఉపయోగపడుతుంది. పైగా పాలేరు కాలువలో నీటి నిల్వ కూడా బాగా పెరుగుతుంది. ఈ పనులు పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాలని ప్రభుత్వం ఆదేశించింది. నిర్మాణంలో ఉపయోగించే మట్టులు, రాళ్లు, ఇసుక వంటివి వృథా కాకుండా ఉపయోగించాలని స్పష్టం చేసింది. అవసరమైతే కొండల్లో పేలుళ్లు చేయడానికి ముందు అధికారుల అనుమతి తప్పనిసరి. ఈ కాలువ నిర్మాణం ఇతర ప్రాజెక్టుల్ని నకిలీగా అనుకరించకూడదని, ఇది ప్రత్యేకమైన పనిగా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ప్రాజెక్టులో ఎంత ఖర్చు అవుతుందో అన్నీ బడ్జెట్‌లోనే ఉండాలని కూడా చెప్పింది. ఈ ఆదేశాలు రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతితో జారీయ్యాయి. ఇప్పుడు ఈ పనులకు అవసరమైన అటు పర్యవేక్షణ, ఇటు నిర్మాణ బాధ్యత ఖమ్మం జిల్లా నీటిపారుదల శాఖ అధికారులకే ఉంది. ఈ కాలువ పూర్తయితే, నీటి కొరతతో బాధపడుతున్న రైతులకు ఎంతో ఉపశమనం లభిస్తుంది. సాగు చేసే భూములకు నీరు అందడం వల్ల పంట దిగుబడులు పెరుగుతాయి. రైతుల ఆదాయం కూడా మెరుగవుతుంది. పైగా ఈ నిర్మాణ పనుల్లో చాలా మంది స్థానికులకు పని దొరుకుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వాహనదారులు, సరఫరాదారులు, కూలీలు లాంటి వాళ్లకు ఇది మంచి ఆర్థిక లాభాలను కలిగిస్తుంది. ఈ కాలువ నిర్మాణం పూర్తి అయితే, పాలేరు ప్రాజెక్టుకు అనుబంధంగా మరిన్ని సాగు భూములకు నీటి సరఫరా జరగనుండటంతో రైతులకు ఆర్థిక ప్రయోజనాలు, ఉత్పత్తిలో గణనీయమైన వృద్ధి ఉండనుంది. ఇది ఒకవిధంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి సంస్కరణల్లో మరో ఘట్టంగా నిలుస్తుంది.



# నూనె గింజలే కాదు.. అభివృద్ధి విత్తనాలు

**ఖమ్మం - మహా:** ప్రభుత్వం వ్యవసాయంలో నూతన మార్గాలను అన్వేషిస్తూ, ఆయిల్ పామ్ సాగుకు విశిష్ట ప్రాధాన్యం ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం అందిస్తూ, దేశీయ ఆయిల్ దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంలో కీలకమైన పాళ్లను వేస్తోంది. తెలంగాణ ఆయిల్ పామ్ సంఘం దిశగా లక్షల ఎకరాల్లో పంట విస్తరించటం, నాణ్యమైన విత్తనాలు, సమగ్ర శిక్షణ, నిర్దిష్ట కొనుగోలు విధానాలు రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకి ముహూర్తం అయింది. పశ్చిమగోదావరి నుండి ఖమ్మం వరకూ వ్యాపించిన ఈ అభివృద్ధి, రైతు హితానికే కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా పుంజుకోలేని మద్దతుగా నిలుస్తోంది. తెలంగాణలో వ్యవసాయం, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు, నూతన దిశలో ప్రగతిపొందుతోంది. రైతుల ఆదాయం పెంచడమే కాకుండా, దేశీయ ఆయిల్ దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడానికి తెలంగాణ ఆయిల్ పామ్ సంఘం కీలకపాత్ర పోషిస్తోంది. 2006 నుంచి నెమ్మదిగా పయనించిన ఈ కార్యక్రమం, ఇప్పుడు లక్షల ఎకరాల్లో విస్తరించి, వ్యవసాయ రంగంలో ఆదర్శమైపోతోంది. రాష్ట్రం మొత్తానా 10-15 కిలోమీటర్ల పరిధిలో క్లస్టర్లుగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రయత్నాలు చేస్తోంది. పంట పండిన వెంటనే పండ్లను సమీప కేంద్రాల్లో సేకరించి రైతులకు సరైన ధరలు చెల్లించడం, స్థిరమైన ఆదాయానికి మార్గం ఏర్పడింది. పెదవేగి శాస్త్రీయ పరిశోధన కేంద్రం నుండి నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసి, పంట సాగులో ఖచ్చితమైన పద్ధతులు అనుసరించటం ద్వారా ఈ సంఘం, కేంద్ర వ్యవసాయశాఖతో సన్నిహితంగా పనిచేస్తోంది. రాష్ట్రంలో ఒకేఒక్క అధికారిక ఏజెన్సీగా నిలబడటంతో టి ఏ పి ఎఫ్ కి జాతీయస్థాయి గౌరవం దక్కింది. ప్రతి ఎకరాకు అవసరమైన ఎరువులు, సాగు శిక్షణలు, పంటకి తగిన మద్దతు ధరలే కాకుండా, 2021లో ప్రారంభమైన బోనకల్ ప్రాజెక్ట్ ద్వారా 43 గ్రామాల్లో ఇప్పటికే విస్తరణ జరగడం, రైతులకు నమ్మకం ఇస్తోంది. ఈ పంట నుంచి లభించే నూనె పారిశ్రామిక రంగానికి కొత్తదనం ఇస్తోంది. నూనె తక్కువగా వచ్చిన పండ్లకూ తగిన మద్దతు ధరలు కల్పించడం ద్వారా రైతులు ఆదాయ నష్టాన్ని చుట్టుకొనకుండా ఉండటానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విధానం పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాలకు దారితీస్తోంది.

### పశ్చిమగోదావరి నుంచి ఖమ్మం వరకూ విజయం

టి ఏ పి ఎఫ్ అంతర్జాతీయ ప్రమాణాలతో, నాణ్యమైన విత్తనాలు పంపిణీ, ఉచిత శిక్షణలు, ఖచ్చితమైన కొనుగోలు విధానాలు అమలుచేస్తూ పశ్చిమగోదావరి, ఖమ్మం జిల్లాల్లో విజయవంతంగా పంట విస్తరింపును సాధించింది. ఇది తెలంగాణ వ్యవసాయ రంగంలో కొత్త దిశానిర్దేశం. కొత్త పంటకు పచ్చని ఆవిర్భావం తెలంగాణ రైతుల హృదయాలలో స్ఫూర్తినిచ్చింది. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను సంపాదించగలిగే ఈ పంట, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఇంధనంగా నిలవబోతోంది. దీనితో వ్యవసాయ రంగంలో ఒక విప్లవాత్మక మార్పు స్పష్టమవుతోంది.

# కార్తీక్- కవితలను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, మే 18, మహా:** మోతే మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన కవిత,కార్తీక్ ల వివాహ వేడుకలో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని పట్టువస్త్రాలను బహుమతిగా అందజేసి,నూతన వధూవరులను ఆశీర్వదించారు.తదుపరి వారికి అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,ఆనందంగా జీవించాలని ఆకాక్షించారు.అదే విధంగా వధువు తల్లీతండ్రులు బత్తుల నాగేశ్వరావు, నాగమణి,వరుడు తల్లితండ్రులు పెరుగు రమేష్,సుజాతతో పాటుగా బంధుమిత్రులను పలకరిస్తూ పేరు పేరునా వారికీ అభివాదం తెలిపారు. ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మాజీ ఎంపీపీ జుకూరి గోపాలరావు, చెగోమ్మ గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డిమల్ల రవణమ్మ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుడిగాలి కిషన్ రావు, జొన్నలగడ్డ రవి, బొల్లెంపల్లి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నర్ర కోటయ్య,మొక్క విరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల కోసం శాంతియుతంగా ఉద్యమిద్దాం..

**కూసుమంచి, మే 18,మహా:** భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ అలి మాట్లాడారు. (ఆర్ పి వి) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు... ముందుగా తెలంగాణ రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు.. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు ? లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞతర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలిస్తే వారికి కృతజ్ఞత సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.. అదేవిధంగా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించిన యెడల మహాత్మా గాంధీజీ చూపిన గాందేయవాదంతో ముందుకు సాగుతూ.. సమస్యలను పరిష్కరింప చేసుకుంటూ వెళ్ళడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థకు చెందిన కమిటీలు ప్రతి గ్రామంలో నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయన్నారు. అనంతరం కూసుమంచి సీఐ సంజీవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప కార్యమని, ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణను రక్షించుకుంటూ.. మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న సయ్యద్ సాదిక్ ఆలికు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు.. శాంతియుత మార్గంలో నిర్వహించే కార్యక్రమాలు సంతోషదాయాకమని ఇతర ఆర్గనైజేషన్లు కూడా రాజ్యాంగ పరిరక్షణ వేదిక నిర్వహించే కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకునే రోజు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈద్గా మైదానంలో మొక్కను నాటారు..ముస్లిం మైనార్టీల ఐక్యతకు నిదర్శనంగా అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశం విజయవంతమైంది.. ఈసమావేశంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఆసిఫ్, అజహరుద్దీన్, లాడెన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ వ్యాపారి ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**కూసుమంచి, మే 18, మహా:** మండలం కేంద్రంలో ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనగిరి ఆంజనేయులును రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఆంజనేయులు సతీమణి వెంకట వీరమ్మ ఇటీవల మృతి చెందారు. ఈసందర్భంగా వెంకట వీరమ్మ చిత్రపటానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన తో పాటు కుమారులు ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు లక్ష్మీ నర్సింహారావు ను ఓదార్చారు. మంత్రి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జూన్‌లో రాష్ట్ర స్థాయి ఎస్‌డబ్ల్యుఎఫ్ మహాసభలు




**ఖమ్మం సిటీ, మహా** ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అను బంధం) రాష్ట్ర 4వ మహా సభలు జూన్ 21, 22 తేదీల్లో ఖమ్మంలో నిర్వహిం చనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు తెలిపారు. ఆదివారం జరిగిన ఖమ్మం డిపో 16వ మహాసభల్లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. మహాసభ ప్రారంభంగా అయి నాల రాంబాబు ప్రాంగణంలో (మంచికంటి హాల్) పతాకావిష్కరణతో సభ ప్రారం భమైంది. పతాకాన్ని డిపో అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు ఆవిష్కరించగా, ప్రతినిధులు రెడ్ సెల్యూట్ చేశారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా మాట్లాడిన వి.ఎస్.రావు, ఖమ్మం డిపోలో కార్మిక ఉద్యమానికి ఉన్న ప్రాధాన్యతను ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సమస్యల పరిష్కారంలో ఖమ్మం ఎస్‌డబ్ల్యుఎఫ్ పోరాటాలు మార్గదర్శకంగా నిలిచాయని చెప్పారు. రాష్ట్ర స్థాయి మహాసభలు ఖమ్మంలో జరగడం గర్వకారణమని పేర్కొన్నారు.

## శివ నాయక్ కుమార్తె వివాహానికి హాజరైన నాయకులు

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని వెంకట్య తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ వీరాభిమాని ఆర్ఎంపి భూక్యా శివలాల్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులన ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ , జుంకీలాల్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ ,భూక్యా మధు,గుగులోతు శివ నాయక్ పాల్గొన్నారుకమిటీ ఎన్నికలు జరిగాయి. గడ్డం వెంకటయ్య అధ్యక్షుడిగా, గుగ్గిళ్ల రోశయ్య కార్యదర్శిగా, గడ్డం అయోధ్య కోశాధికారిగా, చెరుకూరి రామకృష్ణ (ఆర్కె నాయుడు) ప్రచార కార్యదర్శిగా, డి. సరిత మహిళా కన్వీనర్‌గా తదితరులు 27 మందితో కూడిన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





# పాలేరు రైతులకు గుడ్ న్యూస్

**కూసుమంచి, మే 18, మహా:** పాలేరు నియోజకవర్గం రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పాలేరు జలాశయంలోకి సాగునీటిని తీసుకొచ్చేందుకు కెనాల్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మున్నేరు నుంచి గ్రావిటీ ద్వారా నేరుగా పాలేరు జలాశయంకు వచ్చే విధంగా కాలువను నిర్మాణం చేసేందుకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాధనలు చేయగా, ప్రభుత్వం కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసింది. దీంతో పాలేరు నియోజకవర్గ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు –పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. పాలేరు జలాశయం ఎండాకాలం వచ్చిందంటే చాలు ఎండుముఖం పట్టడం..డెడ్ స్టోరేజీ స్థాయిలోకి వెళ్ళడం జరుగుతుంది.. నీటిమట్టం తగ్గగానే రైతులు మంత్రులను కలవడం, మంత్రులు సాగర్ నుంచి నీళ్ళు విడుదల చేసి పాలేరు జలాశయం నింపడం జరుగుతుంటుంది.. ఇది నిత్యకృత్యంగా మారింది. తద్వారా ఆయకట్టు రైతులు చాలా ఇబ్బందులు పడిన పరిస్థితి అనేక దఫాలుగా సాగింది. ఒకానోకదశలో యాసంగి పంటలు ఎండిపోయిన పరిస్థితి నెలకొంది.రైతులు సాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని అనేక సార్లు ధర్నాలు కూడా చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఉండకపోవచ్చు. పాలేరు జలాశయం నిత్యం నిండు కుండను తలపించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే ఒక వైపు నాగార్జున సాగర్ ద్వారా కృష్ణమ్మ నీళ్ళు.. మరో వైపు సీతారామప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీటిని పాలేరు జలాశయం కు తీసుకొచ్చి అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం చూస్తోంది. ఇప్పటికే సీతారామ్ ప్రాజెక్టును ప్రారంభించగా వైరా జలాశయం వరకు నీళ్ళు వస్తున్నాయి. మిగిలిపోయిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి కొద్ది నెలల్లోనే సీతారామా ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ పరవళ్లు పాలేరు జలాశయం కు రానున్నాయి. అంతే కాకుండా మూడవ ప్రయత్నంగా ఇప్పుడు మున్నేరు నుంచి గ్రావిటీ ద్వారా మున్నేరు వరద నీటిని పాలేరు జలాశయం కు తీసుకొచ్చేందుకు కాలువ నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. అతి కొద్ది నెలల్లోనే ఈ పనులు పూర్తి చేసి యోచనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. దీంతో మూడు వైపులా నుంచి పాలేరు జలాశయం కు నీళ్ళు వచ్చే అవకాశం ఉండటంతో ఇంకా నుంచి పాలేరు జలాశయం నిండుకుండను తలపించే అవకాశం ఉంటుంది. జలాశయంకు అవసరమైనప్పుడు నాగార్జున సాగర్ నుంచి కానీ, సీతారామ ప్రాజెక్టు నుంచి కానీ నీటిని విడుదల చేసుకునే అవకాశం ఉంది. తద్వారా జలాశయం నిత్యం నిండుకుండలా కనిపించడం ఖాయమని ఇరిగేషన్ అధికారులు అభిప్రాయపడతున్నారు. అదే జరిగితే పాలేరు నియోజకవర్గ మరో పశ్చిమ గోదావరి లా మారడం ఖాయమని ప్రజలు భావిస్తున్నారు. చూద్దాం రాబోయే రోజుల్లో ఎలా పాలేరు జలాశయం ఎలా ఉండబోతుందో..?

మహా పత్రిక
ANN తెలుగు

# పొంగులేటికి నీరాజనం



**కోదాడ/ పాలేరు / మధిర / ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నీరా'జనం' పలికారు. కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం గొల్లగూడెంలో జరిగిన బత్తుల నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. పాలేరు నియోజవకర్గంలోని కూసుమంచిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సింహారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధర్మతండాలో గుగులోత్ ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో పసుపులేటి సత్యనారాయణ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండా, కస్నాతండా, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్ఆర్ హోమ్స్ లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కట్టకూరు, ముదిగొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

# మధిర అభివృద్ధి పరుగులు

**ముదిగొండ , మహా:** మధిర నియోజకవర్గంలో అభివృద్ధి కొత్త దిశలో పరుగులు పెడుతోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ముదిగొండ మండల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, సంక్షేమం మరియు అభివృద్ధిలో మధిర ముందుండటం భట్టి విక్రమార్క నాయకత్వం వల్ల సాధ్యమైందన్నారు. పేదల కోసం చరిత్రలో నిజంగా పని చేసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ఇందిరమ్మ కుటుంబం భావజాలాన్ని ప్రజల్లోకి మళ్ళీ తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ నిర్మాణం, బలోపేతం, ప్రభుత్వ పథకాల ప్రచారం వంటి అంశాలు రానున్న సంస్థాగత ఎన్నికల దృష్ట్యా మరింత ప్రాధాన్యత పొందుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమ్మినేని రమేష్ బాబు, మాజీ జడ్పీటిసి బుల్లెట్ బాబు, జోన్ ఇంచార్జ్ కందిమళ్ల వీరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.దుతూ, సంక్షేమం మరియు అభివృద్ధిలో మధిర ముందుండటం భట్టి విక్రమార్క నాయకత్వం వల్ల సాధ్యమైందన్నారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక యల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



**ఖమ్మం - మహా:** తెలంగాణ భక్తి సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే శ్రీశ్రీశ్రీ రేణుక యల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం కూడా ఘనంగా జరిగింది. ఆదివారం స్థానిక ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డ, 47వ డివిజన్‌లో భక్తిశ్రద్ధల మధ్య తల్లి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది. ఈ వేడుకలో అమ్మవారి కళ్యాణం, ఉరేగింపులు, తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు భక్తజన సమూహాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దాయి. ఉదయం 10 గంటలకు తల్లి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, కార్పొరేటర్ శ్రీ తోట రామారావు గారు హాజరై తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం విశేషం. మధ్యాహ్నం 12 గంటలకు, అనంతరం సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఊరేగింపును అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొని తల్లి దర్శన భాగ్యం పొందారు. ఉత్సవం అనంతరం తీర్థప్రసాదాలు అందించడంతో భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో శబరి స్వామి చౌదరి వెంకయ్య, స్వామి చౌదరి శ్రీను, స్వామి చౌదరి సైదులు, స్వామి చౌదరి ఉప్పి సాయి, స్వామి చౌదరి తీరాపోబా ప్రత్యేక పాత్ర పోషించారు. వీరి సేవా నియోజకత్వంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ఉత్సవాన్ని జయప్రదంగా మార్చారు.

# భూ భారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**నేలకొండపల్లి, మే 18 మహా:** భూ భారతి లో వచ్చిన దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను అదేశించారు. మండలం లోని అమ్మగూడెంలో ఆదివారం పర్యటించిన సందర్భంగా స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎన్ని దరఖాస్తులు అందాయి... వాటిలో ఎన్ని పరిష్కరించారు. అవి ఏ స్థాయిలో ఉన్నాయి. ఎన్ని బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయి. అని/వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ను శర వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వాటి పరిష్కారంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆదేశించారు. వివిధ సమస్యల పై గ్రామస్తులు మంత్రికి వినతి పత్రాలు అందించారు. అనంతరం గ్రామంలో నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, అడపాల రామారావు, గండు జానయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా హెచ్ఐవి అవగాహన

**ఖమ్మం, మహా:** అంతర్జాతీయ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి భాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్నవారిని గౌరవంగా చూస్తూ ప్రేమానురాగాలు చూపించాలని సూచించారు. హెచ్ఐవితో మరణించినవారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మణరావు, మోహన్ రావు, ఏఆర్టి సిబ్బంది, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది, జాగృతి ప్రతినిధులు, లింక్ వర్కర్లు పాల్గొన్నారు.





# నషాలానికి కిక్కు..!

**ఖమ్మం - మహా:** రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచడంతో మందు బాబులకు నషాలానికి కిక్కు ఎక్కింది. మందు ప్రియుడు ఊహించని విధంగా ప్రభుత్వం ఒక్కసారిగా ధరలు పెంచడంతో ఉమ్మడి జిల్లాలో అధిక భారం పడుతుంది. రోజువారీ మద్యం వినియోగం అత్యధికంగా ఉండే జిల్లాల్లో ఒకటైన ఖమ్మంలో, పెరిగిన ధరలతో మద్యసేవకులకు గట్టిపాటు తగిలింది. ఐతే ప్రభుత్వ ఆదాయానికి ఇది శుభవార్తగా మారింది. కానీ సామాన్య మధ్య తరగతి కుటుంబాల్లో మాత్రం దీనివల్ల ఆర్థిక ఒత్తిడి పెరిగింది. ఖమ్మం జిల్లాలో రోజువారీ మద్యం విక్రయాల గణాంకాల ఆధారంగా చూస్తే, ఈ ధరల పెంపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు రూ.7 కోట్లు పైగా అదనపు ఆదాయం లభించే అవకాశముంది. కానీ దీని భారం మాత్రం నేరుగా మద్యం సేవించే ప్రజలపై పడుతోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్యం ధరల పెంపు నిర్ణయం ప్రకారం, క్వార్టర్ బాటిల్‌పై రూ.10, హాఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 పెరిగింది. ఈ పెంపు దక్షిణ తెలంగాణలో అత్యధిక మద్యం వినియోగం కలిగిన జిల్లాల్లో ఒకటైన ఖమ్మంలో ప్రజలపై స్పష్టంగా ప్రభావం చూపింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 216 అధికారిక మద్యం షాపులు ఉన్నాయి. వీటి అధిక భాగం ప్రతి రోజు సగటున లక్షకు పైగా బాటిళ్లు విక్రయిస్తున్నాయి. పెరిగిన ధరలతో, ఒక్కో బాటిల్‌పై కనీసం రూ.10 నుండి రూ.40 వరకు అదనంగా వసూలవుతోంది. దీంతో జిల్లాలో రోజుకు సుమారు రూ.25 నుండి రూ.26 లక్షల వరకు అదనపు ఆదాయం ప్రభుత్వం ఖజానాకు చేరుతుంది. ప్రతి రోజు అమ్ముడయ్యే లక్షల మద్యం బాటిళ్లు ఈ పెంపుతో నెలాఖరికి కోట్ల రూపాయల వరకూ ప్రభుత్వానికి లాభాన్ని తీసుకొస్తున్నాయి. కానీ ఇదే లాభం, మద్యపానానికి అలవాటుపడిన వ్యక్తుల కుటుంబాలకు భారం అవుతోంది. వారి ఆదాయం ఎంతైనా, ప్రతి రోజు మద్యం ఖర్చు పెరగడంతో కుటుంబ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోంది. ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో, కూలీలు, డ్రైవర్లు, శ్రమ జీవులు రోజువారీగా మద్యం మీదే డబ్బులు ఖర్చు పెడుతున్నారు. ఇప్పుడు ధరల పెంపుతో వారిలో చాలామంది చౌక మద్యం వైపు మొగ్గుతుండడం, బెల్ట్ షాపుల డిమాండ్ పెరగడం వంటి దుష్ఫలితాలు కనిపిస్తున్నాయి. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం ఈ పెంపును ఆదాయ సమృద్ధికి ఉపయోగపడే చర్యగా సమర్థించుకుంటోంది. ఖమ్మం జిల్లాలో మాత్రమే నెలకు రూ.7 కోట్లకు పైగా అదనపు ఆదాయం వస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో చూస్తే ఈ ఆదాయం సులభంగా వంద కోట్లకు పైగా ఉండే అవకాశం ఉంది. అయితే, దీని ప్రతిస్పందనగా తాగుబోతుల ఆర్థిక భద్రత, కుటుంబ సమాజం స్తంభించే ప్రమాదం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఖమ్మం జిల్లా నుంచే రోజుకు సుమారు 1.5 లక్షల మద్యం బాటిళ్లు అమ్ముడవుతుండటం ప్రభుత్వం ధరల పెంపు నిర్ణయాన్ని ఎంతగా ఆదాయ వృద్ధికి మలచిందో స్పష్టంగా చూపిస్తోంది. కానీ దీని పర్యవసానాలు సామాజికంగా, కుటుంబ పరంగా ఎంతవరకు విస్తరిస్తాయో అన్నది ప్రశ్నార్థకమే. సామాన్యుడి జేబు ఖాళీ అవుతున్నప్పటికీ, ప్రభుత్వ ఖజానా మాత్రం నిండి పోతోందన్న వాస్తవాన్ని ఈ నివేదిక స్పష్టంగా బహిర్గతం చేస్తోంది.

# భద్రాద్రిలో తహసీల్దార్ల భారీ రీలొకేషన్

**ఖమ్మం - మహా:** భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో ఎన్నికల సీజన్ పూర్తయ్యాక, పరిపాలనా పునఃసంస్కరణ లక్ష్యంతో కీలక తహసీల్దార్ల స్థానాంతరాలు చేపట్టబడ్డాయి. ఈ రీలొకేషన్‌లు జిల్లా పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించే దిశగా కీలకమైన నిర్ణయంగా భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటిల్ ఆధ్వర్యంలో ఈ బదిలీల ప్రక్రియ జయవంతంగా ముగిసింది. ఈ బదిలీల్లో ప్రముఖమైన స్థానాల కొరకు అనుభవజ్ఞులైన అధికారులు నియమితులయ్యారు. బి. భగవాన్ రెడ్డి దమ్మపేట తహసీల్దార్‌గా నియమితులయ్యారు. శ్రీ ఎల్. వీరభద్రం అస్వారావుపేట తహసీల్దార్‌గా పోస్టింగ్ పొందారు, ఇది శ్రీ వి. కృష్ణ ప్రసాద్ స్థానం. వి. కృష్ణ ప్రసాద్ అస్వారావుపేట నుండి సుజాతనగర్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. సుజాతనగర్ నుండి శ్రీమతి జి. సిరీషా బుర్గంపాహాడ్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. కరకగూడెం తహసీల్దార్‌గా శ్రీ జి. ప్రతాప్ నియమితులయ్యారు, ఇది శ్రీ పి. నాగప్రసాద్ స్థానంగా వచ్చింది, అతడు ప్రమోషన్ పొందాడు. తదితరులు కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా శ్రీ అనంత రామకృష్ణ నియమితులయ్యారు. ములకలపల్లి నుండి శ్రీ జి. పుల్ల రావు అన్నపూరెడ్డిపల్లి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. అన్నపూరెడ్డిపల్లి నుండి శ్రీ డి. జగదీశ్వర ప్రసాద్ భద్రాచలం తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. భద్రాచలం నుండి శ్రీ టీ. శ్రీనివాస్ జూలూరుపాడు తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. జూలర్పాడ్ నుండి శ్రీమతి కె. స్వాతి బిందు కలెక్టర్ కార్యాలయంలో ఆథరైజ్డ్ ఆఫీసర్ (%ా=%)గా బదిలీ అయ్యారు. ఆథరైజ్డ్ ఆఫీసర్ నుండి శ్రీ ఎన్. రాజేంద్రనాథ్ డీఈవోగా భద్రాచలం కార్యాలయానికి బదిలీ అయ్యారు. డీఆవో నుండి శ్రీ బి. గనియా ములకలపల్లి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. పినపాక నుండి శ్రీ ఎ. నరేష్ మనుగూరు తహసీల్దార్‌గా, శ్రీ పి. సమ్మయ్య పినపాక తహసీల్దార్ ఇన్‌ఛార్జిగా (నాయిబ్ తహసీల్దార్) నియమితులయ్యారు. అలాగే, శ్రీ పి. ముత్తయ్య టెకులపల్లి తహసీల్దార్ ఇన్‌ఛార్జిగా నియమితులయ్యారు. ఈ అధికారులు తక్షణమే తమ బాధ్యతలను చేపట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# రాయల నాగేశ్వరరావు,కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన మీడియా ప్రతినిధులు

**నెలకొండపల్లి, మే 18 మహా:** ఖమ్మం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీ ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన. మీడియా ప్రతినిధులు ప్రజావేదిక న్యూస్ ఎడిటర్ గంజికుంట్ల వెంకన్న, ఎన్టీవీ పాలేరు రిపోర్టర్ శ్రావణ్ కుమార్, టీవీ5 రిపోర్టర్ గొలుసు ఆంజనేయులు, రాయల నాగేశ్వరావు గారి దంపతులకు స్వీట్లు అందించి చల్లగా నిండు నూరేళ్ల ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటూన్నాము. అని ఆశీర్వదించి.
శుభాకాంక్షలు తెలియజేశారు.

